పెద్ద కథ :

# అమ్మానాన్నెవరు?

## ఆశాలత

ఆకాశంలోని తెలిమబ్బు తునకలు ఏటిలోని చేపపిల్లలతో వియ్యమొందుతున్నట్లు నీటిలో ప్రతిబింబిస్తున్నాయి. అస్తమయ సూర్యుని అరుణకాంతులు సోకో, మరేమోగాని ఏటిఒడ్డున కూర్చున్న వాసవి బుగ్గలు ఎర్రవారినయి ఎక్కడో దూరాన నింగి—నేల ముద్దు పెట్టుకొంటున్నాయి. ఆమె దగ్గరగా కూర్చున్న శశిధర్ మరి కొంచెం ముందుకు వంగి ఆమె చెవిలో చెప్పిన మాటకు ఆమె ఫక్కున నవ్వింది. అతడూ శృతి కలిపాడు. ఆ నవ్వులు గవ్వల గలగలరింపులై ఆ ఏటి చిరుతరంగాల సవ్వడికి శృతులు కలిపాయి.

అరవిచ్చిన ముద్దమందారంలాగున్న ఆమె మోహాన్ని కాంతులీనే కళ్ళతో చూస్తూ, "రూపలావణ్యాలకు సంబంధించిన అందం అంతా స్త్రీ సొంతం కావడం చిత్రం కదూ" అన్నాడు.

ఇసుకలో గీతలు గీస్తున్న వాసవి తలెత్తి అతని ముఖంలోకి చూసి, "నాకెందుకో భయంగా వుంది బాబూ" అన్నది.

"వాసవీ! సప్త సముద్రాలైనా ఆపోశనం పట్టవచ్చునేమో గాని, స్త్రీ హృదయాన్ని మాత్రం అర్థం చేసుకోలేం."

అతని ముఖంలోకి చూసింది.

"అవును వాసవీ! నాన్నగారు, అమ్మ వచ్చారు. సానుభూతితో నన్నర్థం జేసుకున్నారు. ఇంత అందమైన అమ్మాయి ఇంటి కోడలుగా వస్తున్నందుకు అమ్మ మురిసిపోయింది. కట్నానికి కక్కుర్తిపడక నా మాటకి విలువిచ్చారు. మీ పెద్దవాళ్ళతో మాట్లాడి లెటరు వ్రాస్తానన్నారు. ఇంకా నీవు భయపడటంలో అర్థంలేదు.

అయినా, ఏదో నను వేధించటానికిలా అంటున్నావేగాని నీకు మన పెళ్ళి జరిగి తీరుతుందని గట్టి నమ్మకముంది."

"నీకెలా తెలుసు."

"ఆ మాత్రం సైకాలజీ అర్థం చేసుకోలేననుకున్నావా? ప్రతి స్త్రీ పెళ్ళికాగానే తన ఇల్లు, తన సంసారం గురించి ఆలోచిస్తుంది. ఇసుకలో నీవు గీసిన గీతల్ని చూస్తే ఆ మాత్రం అర్థం కాకపోదు."

"శశీ" అంటూ అతని ఎదపై వాలిపోయింది.

తెల్లని కాగితాల్ని ఉండలుచేస్తూ ఏటి ఒడ్డున కూర్చునున్న నాకు వారి మాటలు వినిపించక పోలేదు. ఇలాటి ప్రేమజంటల్ని చూడటం నాకు పరిపాటే.

* * *

కాలగమనంలో మరో నెలరోజులు గడిచిపోయాయి. ఆకాశం చీకటివర్ణాన్ని పరిపిస్తోంది. అంతలో మిన్నునుంచి మన్నుకి వేచిన స్వర్ణసోపాన పంక్తివలె మెరుపు మెరిసింది. తర్వాత ఫెళఫెళార్భాటము వినవచ్చింది. కిటికీదగ్గర నిల్చుని ప్రకృతిలో జరుగుతున్న వింతల్ని చూస్తూ నిలబడ్డాను. రచనా వ్యాసంగమనే నదికి వాస్తవికత, భావుకత అనే రెండూ రెండు అంచులు. వాస్తవికతలో నిల్చి భావుకతను గానం చేయటం నా కలవాటు. అందుకే పరిశీలనగా చూస్తూ నిలబడ్డాను.

అంతలో ఎవరో తలుపుకొట్టిన చప్పుడు వినిపిస్తే వెళ్ళి తలుపు తీశాను. ఆ వచ్చింది ఎవరో కాదు; వాసవి.

"కూర్చో" అంటూ కుర్చీ చూపించి చదువుతూ వదిలివేసిన హిందూ 'లా' ని షెల్ఫులో సర్దుతూ, "ఏమిటలా వున్నావ్" అనడిగాను.

"మీతో కొద్దిగా పనుండి వచ్చాను" కూర్చుంటూ అన్నది.

ఆమె చేతిలోని కవరువంక కుతూహలంగా చూస్తూ "చెప్పు" అన్నాను.

ప్రేమికులు, అందులో ముఖ్యంగా విఫల ప్రేమికులు తమ కథ చెప్పుకోవాలని ఆరాటపడతారు. ఆ ఆరాటం తీరేందుకు చెప్పుకొనే ఆ కథే వారిని సేదదీరుస్తూ వుంటుంది. 'లా' ప్రాక్టీసు పెట్టిన తర్వాత కేసులొస్తాయో లేదో నాకు తెలియదుగాని, రచయిత్రిగా పేరు తెచ్చుకున్న తర్వాత వింతవింత సమస్యలు తెచ్చి నా ముందుంచుతున్నారు. అవన్నీ నా కలానికి మేతగా ఉపయోగపడుతున్నాయి.

వాసవి చెప్పింది ఓపిగ్గా విని రేపు ఉదయం కనిపించమని చెప్పి పంపించేశాను. కిటికీ దగ్గరకు చేరాను. తెల్లటి నీటిధారలు చీకట్ని పారద్రోలుతున్నాయి. కాని ఎందుకో నిలోచ్చలేక వచ్చి కవరు తెరిచాను. అది శశిధర్ కి వాళ్ళ నాన్నగారు వ్రాసిన లేఖ.

చిరంజీవి శశిధర్ కి,

మీ నాన్న దీవించి వ్రాయునది. మొన్న వాసవి తల్లిదండ్రు

లతో అన్ని విషయాలూ మాట్లాడుదామని వెళ్ళాను. కాని ఆరా తీయగా తెలిసిందేమిటంటే, వాసవి నాన్న అని చెప్పబడుతున్న 'రాజారావు' వాసవి తండ్రి గాదు. వాసవికి జన్మనిచ్చిన తండ్రి ఏనాడో కాలగర్భంలో కలిసిపోయాడు. ఆ నాటినుంచి తల్లీకూతుళ్లు ఇతడి పంచనే బ్రతుకుతున్నాం.

బాబూ, నీ సుఖాన్ని కాంక్షించే, కట్నానికి ఆశ పడక నీవు మనసుపడ్డ పిల్లతో మనువు కట్టాలనుకున్నాను. కాని, నీతి_జాతి లేనివాళ్ళతో వియ్యమందుకునే ఔదార్యం నాకు లేదు. ఈ విషయంలో నన ్నర్థం చేసుకుంటావని ఆశిస్తున్నాను.

నిజానికి, ఈ విషయం నా నుంచి నాకు తెలియకుండా దాచిపెట్టావన్న బాధకూడా వుంది.

—నీ నాన్న

క్రింద సంతకం జూసి తర్వాత కాగితం త్రిప్పాను. అది శశిధర్ వాసవికి వ్రాసిన లేఖ

వాసవీ,

నాకు ప్రేమించడమే గానీ, వంచించడం చేతకాదు. నీవు లేని నా బ్రతుకు చంద్రుడులేని రాత్రని నమ్మాను. అందుకే అమ్మనీ, నాన్ననీ పిలిపించి నా అభిప్రాయం చెప్పాను. వారుకూడా నా మాట కాదనలేదు.

నీవు నాన్నా! అని పిలిచే రాజారావుగారు మీ నాన్నగారు కాదా? అయ్యో వాసవీ! మా వాళ్ళకి ముఖాన్నెలా చూపించేది? కట్నం లేకుండా పెళ్ళి జరిపించటానికి నాన్నగార్ని ఒప్పించాను. కాని, నీతి_జాతి అంటే ప్రాణమిచ్చే ఆయన్ని యెలా సమాధాన పర్చాలో నాకర్థంగావటం లేదు. నాన్నగారు వ్రాసిన లెటరు కూడా జతపరుస్తున్నాను. ఏం చేయాలో నీవే చెప్పు.

అయినా, మనం ఎన్నోసార్లు మనసులు విప్పి మాట్లాడుకున్నాం. ఈ విషయం నా నుంచి ఎందుకు దాచావ్ వాసవీ!

—నీ శశిధర్.



ఆ తర్వాత లెటరు తీశాను. అది వాసవి వాళ్ళమ్మగారికి వ్రాసింది.

అమ్మా!

మృత్యువుతో పోరాడి నాకు జన్మనిచ్చావు. గుజ్జనగూళ్ళు తినిపించి ఇంతదాన్ని చేశావు. ఒక్క మాటడుగుతాను చెప్పగలవా?

అమ్మా! నాన్నెవరు? నన్ను వళ్ళో కూర్చోబెట్టుకుని ఎన్నో కథలు చెప్పిన ఆయన; నేను 'నాన్న' అని పిలిచిన ఆయన నా నాన్న కాదా అమ్మా!

ఆఖరికి నన్ను ప్రాణంకంటె మిన్నగా ప్రేమించిన శశికూడా, 'ఈ విషయం నా నుంచి ఎందుకు దాచావ్ వాసవీ?' అని అడుగుతున్నాడు. అమ్మా! వీళ్ళు నేదంతా అబద్ధమని ఒక్కమాట అనమ్మా! వీళ్ళ నోళ్ళు మూయించమ్మా!

మనము నీతి_జాతి లేనివాళ్ళమమ్మా. వీళ్ళ మాటల్తో నాకు మతి పోతోంది. కనీసం నీవైనా, 'వాసవీ, నీకు తెలిసిందంతా అబద్ధం'' అని ఒక్కమాట వ్రాయమ్మా. నాకదే పదివేలు.

నీ లెటరుకోసం క్షణాలు లెక్కపెడ్తూ,

—నీ వాసవి.

వాసవి వ్రాసిన లెటరు ముగించి తర్వాతది తెరిచాను. అది వాసవికి వాళ్ళ అమ్మగారు వ్రాసింది.

వాసవీ,

నీ లెటరు, నువ్వు జతచేసి పంపిన లెటర్సు చదివాను. ప్రతి వ్యక్తీ ఏదో చెయ్యాలనుకొని మరేదో చేస్తాడు. అదే జీవితమనే డైరీలో వ్రాసుకుంటాడు. కాని, తాను చేసే ప్రతి పనికి తన అంతరాత్మకి సంజాయిషీ యిచ్చుకోవాలనుకుంటాడు. కాని, తన రక్తం పంచుకొన్న వారికి కూడా సంజాయిషీ యిచ్చుకోవలసి వస్తుందని అనుకోడు. అయినా కొన్ని పరిస్థితులలో అవసరం, న్యాయం అనిపించింది మరికొన్ని పరిస్థితుల్లో అనవసరం, అన్యాయం అనిపించవచ్చు. ఏది ఏమైనా ఈ వేళ నువ్వు నా అంత దానివయ్యావు. అందునా పోస్టు గ్రాడ్యుయేషన్ చదువుతున్నావు. నేను చెప్పేది అర్థంజేసుకొని, ఒక నిర్ణయానికొస్తావని ఆశిస్తాను. ఇప్పటికి ఇరవై ఏళ్ళ క్రితం జరిగిన కథ ఇది__

నేను మెట్రిక్యులేషన్ పూర్తి చేయక మునుపే మాధవ్ నా జీవితంలోకి ప్రవేశించాడు. ఆయన ఒక మిడిల్ స్కూల్ టీచరు. మా మకాం ఇరుకు సందులో, రేపో_మాపో కూలిపోవడానికి సిద్ధంగానున్న పెంకుటిల్లు. నా అన్నవారు లేని మాధవ్ కోసం రోజూ వచ్చే వ్యక్తి రాజారావుగారు. ఖరీదయిన బట్టలు కడ్తూ, ఖరీదయిన సిగరెట్స్ కాలుస్తూ, ఖరీదైన జీవితం గడిపే రాజారావుగారు, బ్రతకలేని బడిపంతులు మాధవ్, ఒకరినొకరు 'అరేయ్' అంటే 'ఒరేయ్' అనుకోవడం నాకు ఆశ్చర్యంగా వుండేది. ఆ విషయమే ఒకసారి మాధవ్ నడిగాను.

''పిచ్చిదానా'' అంటూ చిన్నగా నవ్వి, ''నేనూ, రాజా చిన్ననాటి స్నేహితులం. ఒక్కమాటలో సూటిగా చెప్పాలంటే నా ఈ రక్తమాంసాలు వాడు పెంచి పోషించినవే'' అన్నారు.

ఆయనేమంటున్నారో అర్థంగాక చూస్తుండిపోయాను.

''అవును నీలా; నేను నిరుపేదని. అయిదుపదుల జీవితాన్ని చవిచూచిన మా నాన్నగారు రెండవ మనువుగా పదునాలుగేళ్ళ ప్రాయంలో నున్న మా అమ్మగార్ని చేసుకున్నారుట. నేను మా అమ్మ గర్భాన పడ్డానట. అప్పటికే ఆపరేషను చేయించుకున్న నాన్నగారు ఆ విషయం విని అగ్గిమీద గుగ్గిలమయ్యారట. నన్ను రూపుమాపమని ఎంతగా హింసించినా అమ్మ అంగీకరించలేదట. ఫలితంగా కట్టుబట్టల్తో బయటకు గెంటబడిందట. అయినా ఆమె అధైర్యపడక జీవితంతో పందెంవేసి నాకు జన్మనిచ్చింది. కాని నాకు పదేళ్ళు నిండక పూర్వమే నన్ను అనాథను జేసి వెళ్ళిపోయింది. ఆ నాటినుంచి రాజాయే నన్నాదుకున్నాడు'' అని తన గాథను వివరించాడు మాధవ్.

నాకు తెలియకుండానే ఆ వేళటినుంచి రాజారావుగారియెడ నాలో భక్తి, గౌరవం ఏర్పడ్డాయి. కాని వారు రోజూ పదకొండు గంటలవరకు మాట్లాడుతూ కూర్చోవటం బాధనిపించింది. కాని ఆయనపట్ల వున్న గౌరవభావంతో ఆ భావాన్ని పైకి వెళ్ళబుచ్చేదాన్ని కాదు. అయినా రోజులు గడుస్తున్నా వారి దైనందిన కార్యక్రమంలో మార్పు లేకపోవడంతో బయటపడక తప్పలేదు. ఆ వేళ, రాజారావుగారు వెళ్ళిపోయిన తర్వాత, కాల్చి పారేసిన సిగరెట్ పీక ముక్కల్ని ఊడుస్తూ, ''ఏమిటి బాబూ, మీ ఫ్రెండు అర్థరాత్రివరకు ఇక్కడే వుంటాడు. ఇంటిదగ్గర ఎదురుచూసేవారెవరూ లేరా'' అనడిగాను.

''నీ బాధని నే నర్థం చేసుకోగలను. కాని, మన బ్రతుకులు పంచదార పూతవేసిన చేదుమాత్రలు'' అంటూ బాధగా కళ్ళు మూసుకున్నారు.

''ఏమిటండీ మీ రనేది?''

''రాజా అర్ధరాత్రివరకు ఇక్కడెందుకుంటాడో తెలుసా?'' అని, ''చీకటంటే వాడికి భయం'' అన్నారు.

''భయమా?'' విభ్రాంతిగా అడిగాను.

''అవును...పగలంతా ఏవో వ్యాపకాలతో కాలం వెళ్ళబుచ్చుతాడు. కాని, ప్రతి రాత్రి వాడి పాలిట కాళరాత్రి నీలా!''

''చెప్పేదేదో తిన్నగా చెప్పండి'' అసహనంగా అడిగాను.

''వైవాహిక జీవితానికి నోచుకోని వివాహితుడతడు.''

''ఎందుకని'' అప్రయత్నంగా అడిగాను.

''ఆమెకు కేన్సర్.''


''........''

''నీలా! వాడి గుండెల్లో బ్రద్దలవుతున్న అగ్నిపర్వతాలు నీకు అర్థం కావు. ఇంటికి వెళ్ళలేక, వెళ్ళకుండా వుండలేక వాడనుభవిస్తున్న చిత్రవధ'' అంటూ బాధగా కళ్ళు మూసుకున్నాడు మాధవ్.

''పోనీ, బాధను మర్చిపోవడానికి ఏ ప్రయత్నం చెయ్యడం లేదా?'' మనస్సులోని కుతూహలాన్ని చంపుకోలేక అడిగాను.

''వాడి పేరు రాజా. రాజాలాగా బ్రతుకుతాడేగాని మధువుకి, మగువకి దాసోహమనడు'' అంటూ నన్ను దగ్గరకు తీసుకున్నాడు.

అప్పటివరకు వున్న గౌరవం, భక్తితోపాటు రాజారావుగారియెడ సానుభూతికూడా నా హృదయంలో చోటు చేసుకుంది.




**మర్నాడుకూడా** వచ్చారాయన. యథాలాపంగా కాఫీ **ఇవ్వా ఆయన ముఖంలోకి** చూశాను. విషాదంగా వున్నా వినా **అపించే గీతికలాగున్నాయి** ఆ కళ్ళు. లోపల బాధపడుతున్నా, **నవ్వుతూ త్రుళ్ళుతూ** తిరిగే వ్యక్తుల్ని ఏ సినిమాలోనో చూస్తాము. **కాని, నేను నిజజీవితంలో** చూస్తున్నాను. మాధవ్ చెప్పిందే నిజ **మయితే పాతికేళ్ళకే** స్త్రీ సుఖానికి లొంగని ఋష్యశృంగవు **డాయన. అంతటి** నిగ్రహశక్తి కలిగుండటం, అందునా స్త్రీ స్పర్శ **అనుభవించిన** తర్వాత కలిగుండటం విశేషమే! ఆయనంత నిష్టగా **వుండటానికి** కారణమేమిటా? అని ఆలోచించాను. బహుశా ఆయన **గారి శ్రీమతి** అందాలరాశి అయి వుండొచ్చు. ఆమెను చూసిన **కళ్ళతో మరో** స్త్రీని చూడటానికి ఇష్టపడటంలేదు కాబోలు. ఈ **ఆలోచన** వచ్చిందే తడవుగా ఆమెను చూడాలన్న ఆరాటం నాలో **బయలుదేరింది.** ఆమాటే మాధవ్‌తో అన్నాను. ఆ రోజే నా **ముందే** రాజారావుగారితో అన్నాడు మాధవ్.

ఆయనేమంటారోనని ఆత్రంగా చూశాను. కాని, ఆయనమాత్రం **అసలా** విషయాన్ని విననట్లే చిద్విలాసంగా సిగరెట్ కాలుస్తూ **కూర్చున్నారు.** నాకు మాత్రం ఏడ్పు వచ్చినంత పనయింది. "ఛీ! **ఎందుకు** అడిగానా?" అనిపించింది.

నేను ఎదురుచూడనిది, కనీసం ఊహించనైనా ఊహించనిది **జరిగింది.** ఆవేళ ఆదివారం. నేను బియ్యంలో రాళ్ళేరుతుంటే ఎదు **రుగా** కూర్చుని కబుర్లు చెప్తున్నాడు మాధవ్. అంతలో రాజారావు గారొచ్చి, "మీరు వంట ప్రయత్నం విరమించండి. ఈ వేళ అంద **రికీ మా** ఇంటి దగ్గరే భోజనాలు" అన్నారు "అదేం" అడిగాను **నేను.**

"సారీ, మిమ్మల్నెప్పుడో మా ఇంటికి పిలవవలసింది...కాని **మా శ్రీమతిగారి**ఆరోగ్యం బాగుండక పోవటంవల్ల వీలవలేదు.**"**

ఆయన నా మాటలు ఎందుకన్నారో నా కర్థంకాక పోలేదు. **కాని ఒకనాడు** నేను నోరు తెరచి అడిగితే అతీపతీ మాట్లాడని **వ్యక్తి, ఈ** వేళ నిమిషాల్లో ప్రయాణం పెట్టాడు. వెళ్ళటమా? **మానటమా?** ఆలోచనలో పడ్డాను.

"మీరెంత త్వరగా బయలుదేరితే మాకంత శ్రమ తగ్గించిన **వారౌతారు."** సిగరెట్ పెట్టి పేపర్ చించుతూ అన్నారాయన.

అప్పటికే మాధవ్ టవల్ చుట్టుకుని స్నానానికి సిద్ధమవ్వడంతో మారుమాట్లాడకుండా లోపలికి నడిచాను.

రాజారావుగారిల్లొక చిన్నడాబా. ఆ ఇంటిముందు ఒకప్పుడు తోట ఉండేది అన్నట్లుగా కొన్ని గుర్తులు మిగిలిపోయాయి గాని ప్రస్తుతం అలాంటిదేమీ లేదు. గోడలకెప్పుడో వేసిన రంగులు వెతుకులాడి పోతున్నాయి. 'అందుకే కాబోలు ఇల్లుచూసి ఇల్లాల్ని చూడమంటారు' అనుకుంటూ మాధవ్ వెనకే ఇంట్లోకి నడిచాను.

"నీలా! నే నిక్కడుంటాను. నీవు లోపలికెళ్ళు" అంటూ ఒక గదిలోకెళ్ళాడు మాధవ్. ఆ గదినిండా చిందరవందరగా పుస్తకాలు పడున్నాయి. క్రిందపడున్న సిగరెట్ పీకల్ని చూసి, "ఇది రాజారావుగారి గదికాబోలు" అనుకున్నాను.

"రా నీలా! మా శ్రీమతిగార్ని పరిచయం చేస్తాను" రాజారావుగారు ముందుకు దారితీయడంతో ఆయన్ననుసరించక తప్పలేదు.

ఎముకలన్నిటిని పేర్చి తోలుసంచిలో కుట్టినట్లున్న ఒక ఆకృతిని చూపిస్తూ, "ఈమే నా శ్రీమతి" అంటూ పరిచయం చేసారు. చేతులు జోడించాను.

ఆమెకూడా చేతులెత్తడానికి ప్రయత్నించి విఫలురాలైంది.

"నెవర్ మైండ్" అంటూ పాలిపోయిన ఆమె పాలభాగాన్ని స్పృశించి, "మీరు మాట్లాడుతూ ఉండండి" అంటూ వెళ్ళిపోయారు. జర జర వేడి కన్నీరు ఆమె కన్నులనుంచి జారి పడింది. ఆమెను ఏమని సముదాయించాలో అర్థంగాక ఉండిపోయాను.

"ఈ ఇల్లు ఒకప్పుడు నవ్వులతో, కేరింతలతో మారుమ్రోగ సంతోషానికి పుట్టినిల్లా అనిపించేది. కాని ఈనాడు..." బావిలోని గొంతుకలా వినిపించింది ఆమె స్వరం.

అంతలో తెల్లకోక కట్టుకున్న ఒక స్త్రీ వచ్చింది.

"ఈమె మా అత్తగారు..." అన్నది. కాని ఆవిడ అదేమీ వినిపించుకోనట్లే ప్రక్కనున్న మందుతీసి రెండు చెంచాలు ఆమె గొంతుకలో పోసి తిరిగి వెళ్ళిపోయింది.

"ఈమెకు వినిపించదు...పాపం, నాతో చేయించుకోవల్సిన రోజుల్లో నాకు చేస్తుంది."

అంతలో దగ్గుతెర ఆమెను క్రమ్మింది. ఆమె కంఠం రాస్తూ

తొలగిన చీరను సరిజేశాను. ఆ ఎముకల గూడులోని ప్రాణం లేచి పోతుందేమో నన్న భయంవేసింది. ఐయిదు నిమిషాల తర్వాత తేరు కొని, "గాభరా పెట్టేశానా" అనడిగింది.

"మాట్లాడనులే" అని, "ఎన్నో నెల" పరీక్షగా చూస్తూ అడిగింది. చెప్పాను.

"ఇక్కడే పురుడోసుకుంటావా?"

"తొలికాన్పు గదా!"

"అయితేనేం, ఇక్కడ మంచి ట్రీట్‌మెంట్ దొరుకు తుంది" అన్నది. ఏమనాలో నా కర్థంగాలేదు. అనుకోకుండా నా దృష్టి ఫోటో ఫ్రేమ్‌మీద పడింది. ఆ ఫోటోలోని రాజారావుగారు ఫుల్ సూట్‌లో, కర్లింగ్ హెయిర్‌తో ఎంతో హుందాగా ఉన్నారు. ఆయన ప్రక్కనున్న ఆమె రూపానికి మంచానికిఅంటుక్కు పోయిన ఈ రూపానికి పోలికేలేదు.

"అది మా పెళ్ళయిన క్రొత్తలో దిగిన ఫోటో."

ఆ మాటలతో దృష్టిని ఆమె వైపు మరల్చాను. గాజు వారిన ఆ కళ్ళనుంచి నీరు చిప్పిల్లుతుంది.

"రోజా రాజా మీ ఇంటికొ గాడు గదూ!" అడిగిందామె.

ఏమంటుందోనని భయమేసినా తలూపాను.

తిరిగి ఆమె అన్నది. "మాధవ్, రాజా ప్రాణస్నేహితులు. కాకపోతే భగవంతుడు నాకే అన్యాయం చేశాడు. నా మూలంగా రాజాకి సుఖశాంతులు లేకుండా పోయాయి. కనీసం మీరైనా రాజాని మరో పెళ్ళికి ఒప్పించండి."

అంతలో దగ్గుతెర క్రమ్మడంతో ఉక్కిరి బిక్కిరి అయింది. అప్పుడే వచ్చిన రాజా ఆమెను పొదివి పట్టుకొని ఛాతిమీద అర చేతిలో రాస్తూ ఆమె చెక్కిలికి తన చెక్కిల్ని చేర్చారు. అలాగే ఆమె నిద్రలోకి జారిపోయింది. మెల్లగా ఆమెను పడుకోబెట్టి, "భోజనం చేద్దురుగాని రండి" అంటూ జవాబుకోసమైనా ఎదురు చూడకుండా దారితీశారు.

డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చున్న నా దృష్టి ఎదురుగా కూర్చున్న రాజారావుగారిమీద పడింది. గంభీరంగానున్న ఆయన ముఖంలోని భావాల్ని చదవలేక పోయాను.

మేము వచ్చేముందు మాధవ్‌ని పిలిపించి ఆమె ఏదో చెప్పింది. ఆ విషయమే దారిలో అడిగాను.

"ప్రేమ పామై పగబట్టి జీవితాంతం తరుముతుందని తెలిస్తే ప్రేమించేదాన్నికాదు అంటుంది" చెప్పాడు.

ఆ మాటల అర్థం తెలియక అడిగాను.

"నీలా! రాజా ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. ప్రేమకి మూలం స్వార్థం అంటారు. కాని వీళ్ళ ప్రేమ త్యాగాన్ని కోరు తుంది. ఆమె రాజాని తిరిగి పెళ్ళిజేసుకోమంటుంది. కాని రాజా ఇటు ఈమెను మర్చిపోలేక చిత్రవధ అనుభవిస్తున్నాడు" అని, "ఒక స్నేహితునిగా కంపెనీ ఇవ్వగలనేగాని ఒకభార్య స్థానాన్ని పూరించలేనుగా" అన్నాడు మాధవ్

నాకు తెలిసిన రాజారావుగారు ఉన్నతవ్యక్తిగా మరో మెట్టు ఎక్కారు. ఆ రోజునుంచి ఆయన రాగానే ఆమె ఆరోగ్యం గురించి పరామర్శించటం అలవాటయింది. అలాగే రాజారావుగారు మాధవ్‌ల సంభాషణల్లో పాలుపంచుకునేదాన్ని. కొన్ని సందర్భాల్లో మాధవ్ లేకపోతే నేనే ఆయనకి కంపెనీ ఇచ్చేదాన్ని. ఆ విధంగా మా ఇద్దరిమధ్యా కూడా స్నేహం పెరిగింది. నా దృష్టిలో స్నేహా నికి నిర్వచనంగా రాజారావుగారు, మాధవ్‌లు మిగిలిపోతే, ఆలు మగల అనురాగానికి రాజారావు దంపతులు మిగిలిపోయారు.

ఆ రోజున కుండపోతగా వర్షంపడ్తుంది. మాధవ్ దుప్పటి కప్పుకొని వర్షం పడనిచోట కూర్చున్నాడు. వర్షం పడుతున్న ప్రదేశాల్లో తపేలాలు గట్రా పరిచి మాధవ్ చెంతకు చేరాను. దుప్పటి నాకూ కప్పుతూ "ఇంట్లో వంటసామానింకా ఏమన్నా మిగిల్చావా?" నవ్వుతూ అడిగాడు.

ఇల్లు చూడగానే నాకూ నవ్వువచ్చింది.

"ఈ రాత్రి శివరాత్రి అయితే బాగుణ్ను. పుణ్యం పురు షార్థం రెండూ కలిసొచ్చేవి" అన్నాను.

"నాకేం, నేను మాత్రం నీ భుజంమీద తల ఆన్చి హాయిగా నిద్రపోతాను."

"అబ్బ, ఈ ఇల్లు మారిపోదాం బాబూ" అన్నాను.

"పిచ్చిదానా, మన సంపాదనలో ఇంతకంటే మంచి ఇల్లు దొరకడం కష్టం" అన్నాడు.

"పోనీ రాజారావుగారిల్లు పెద్దదేగా...అక్కడుండ గూడదా?" అడిగాను.

"వద్దు నీలా, వాడు ప్రశాంతతని వెదుక్కుంటూ ఈ ఇంటి మెట్లెక్కుతాడు. మనమా ఇంటికెళ్ళి ఈ మాత్రం ప్రశాంతతని కూడా వాడికి కరువు చెయ్యొద్దు."

తిరిగి అన్నాడు, "నేను డిగ్రీ పాసవ్వగానే, మాధవ్! నేను పెట్టుబడి పెడ్తాను. ఏదైనా వ్యాపారం చేసుకోరా!" అన్నాడు.

"మరి ఎందుకు చెయ్యలేదు" అడిగాను నేను.


"కాలూ చెయ్యి కూడదీసుకోలేని రోజుల్లో వాడి దయా భిక్షమీద ఆధారపడ్డాను. కాని ఈవేళ నా కాళ్ళమీద నేను నిల బడగలిగే స్తోమతుండే వాడిమీద ఆధారపడటం భావ్యంగాదు. నీలా! కన్నీటితో వాడికాళ్ళు కడిగినా రుణం తీర్చుకోలేను" అంటూ భుజంమీద వాలిపోయాడు.

నా హృదయంలో రేఖమాత్రంగా నిల్చిపోయిన ఉదాత్త వ్యక్తి రాజారావుగారు సరికొత్త రంగుని పులుముకున్నారు. నా మనస్సు కృతజ్ఞతతో నిండిపోయింది.

నేను మాధవ్ అర్ధాంగిని. రాజారావుగారు మాధవ్ ప్రాణ మిత్రుడు. అప్పటివరకు అంతకుమించిన సంబంధ బాంధవ్యాలు మా మధ్య లేవు.

కాలచక్రం ఆగలేదు. నాలోని పాప కదులాడటం ప్రారం భించింది. "ఇక్కడే హాస్పిటల్లో చేర్పిద్దాం. సరైన ట్రీట్‌మెంట్ దొరుకుతుంది." రాజారావుతో అన్నాడు మాధవ్.

మా పుట్టింటి స్థితిగతుల్ని దృష్టిలోపెట్టుకొని మాధవ్ ఆ మాట అన్నాడనుకొన్నాను. తల్లి లేదు. పక్షవాతంతో మంచానపడ్డ తండ్రితో ప్రతిచిన్న విషయానికి చిర్రు బుర్రులాడే వదినతో సతమతమయ్యే అన్నయ్య, అందుకే తొలి కాన్పయినా మాధవ్ మాట అనగానే అంగీకరించాను.



నన్ను హాస్పటల్లో చేర్పించారు. రోజూ మాధవ్ క్యారియర్ తీసుకొస్తుండేవాడు. రాజారావుగారు విధిగావచ్చి పోతుండేవారు. పరీక్షలు, మందులకు అయ్యే ఖర్చులన్నీ ఆయనే భరించేవారు. ఎలాగైతేనేం మాలోని నోములపంటగా నీవు భూమిపై పడ్డావు. తీర్చిదిద్దినట్లున్న రూపురేఖలతో ఎంతో అందంగా కన్పిస్తున్న నిన్ను చూస్తే చాలు, వెర్రి ఆనందంలో మునిగిపోయేవాడు మాధవ్. రోజులు గడుస్తున్నాయి. కాని నా పుట్టింటికి వారెవ్వరూ రాలేదు.

నన్ను డిశ్చార్జి చేసేరోజు వచ్చింది. ఇల్లు కడిగించి, ముగ్గులు పెట్టించి, నన్ను తీసికెళ్ళాలని వస్తున్నాడు మాధవ్. కాని దారిలోనే యాక్సిడెంట్ ... నేను అయిదు సంవత్సరాల వయస్సులోనే తల్లిని పోగొట్టుకున్నాను. కాని నీవు పొత్తిళ్ళలోనే తండ్రిని పోగొట్టుకున్నావమ్మా. విధి నా నుదుటి కుంకుమ తుడిచేసింది. ఆ వార్త విని నన్ను చూడటానికి బంధువులు రాకతప్పలేదు. వచ్చారే గాని ఎవరి మట్టుకు వారు ఎక్కడ అంటుకుంటే మీద పడుతుందోనని తప్పుకు తిరిగారు. కాని రాజారావుగారే ముందుకువచ్చి ఖర్మకాండ జరిపించారు. అందరూ అన్ని బంధాలు త్రెంచుకున్నా ఆయనమాత్రం స్నేహబంధాన్ని త్రెంచుకోలేక పోయారు. ఈ పీడ ఎక్కడిదా! అన్నట్లుగా చూసే వదినె చూపుల్ని భరించలేక పోయాను. నా విషయంలో ఎవరికి వారు భుజాలు తడుముకుంటున్న తరుణంలో రాజారావుగారు వచ్చి, ‘‘నీలా నాకు నీ వాళ్ళెవరూ నిన్ను ఆదరిస్తారన్న నమ్మకం లేదు. ఒకవేళ నీకా నమ్మకముంటే, అభ్యంతరం లేకపోతే, మాధవ్‌కి పంచప్రాణాలయిన ఈ పాపని నా కిచ్చి వెళ్ళవచ్చు లేదా నువ్విక్కడున్నా, ఒకనాడు ఏ బాంధవ్యంతో రాజా పోషణని స్వీకరించావో అదే బాంధవ్యంతో మీ పోషణ భారాన్నికూడా సంతోషంగా స్వీకరిస్తాను. నీ ఇష్టం’ అన్నారు.

ఏం చేయాలి? అన్నది నాకొక సమస్యగా తయారయింది. నా తోడబుట్టిన వారుగాని, బంధువులుగాని ముందుకువచ్చి ఆ మాత్రపు భరోసా ఇచ్చినవారు లేరు. చెయ్యి అందిస్తున్న పెన్నిధిని కాదని ఎవరికోసమో అర్రులు చాచటం అవివేకం అనుకున్నాను. కాని అయినవారిందరుండగా కానివారి అండన తలదాచుకుంటే ఈ సంఘం వ్రేలెత్తి చూపదా? అన్న అనుమానం వచ్చింది.

కాని వ్రేలెత్తి చూపే ఈ సంఘం రాజారావుగారు మాధవ్‌కి ఖర్మకాండ జరుపుతుంటే ఏం చేసింది?

దీర్ఘంగా ఆలోచించి ఒక నిర్ణయానికొచ్చాను. ‘నా’ అన్నవారు లేని మాధవ్ ఎవరి సహాయ సహకారాలతో చదువుకొని పెద్దవాడయ్యాడో, ఆయన సహకారంతోనే నిన్ను పెంచి పెద్దదాన్ని చేయాలనుకున్నాను. అందుకే అక్కడే ఉండిపోదల్చుకున్నాను.

నా నిర్ణయం విని గుండెలమీద భారం తొలగిపోయినట్లుగా అనుభూతి పొందారు బంధువర్గమంతా. ఖర్మకాండ పూర్తయిన మూడోనాటికి కాబోలు తన ఆకలికూడా ఎరుగని పసిపాపని ఒడిలో పెట్టుకుని ఒంటరిగా మిగిలిపోయాను. రాజారావుగారు అలవాటు ప్రకారం పన్నెండు గంటలవరకు మంచీ-చెడూ మాట్లాడుతూ కూర్చునేవారు. మాధవ్‌తో కాలం గడిపిన ఆ ఇంట్లో ఒంటరిగా కాలం గడపాలంటే బాధ వేసేది. రాజారావుగారింట్లోకి వెళ్ళిపోదామా! అన్న ఆలోచన వచ్చింది. కాని, ‘‘నీలా! వాడు ప్రశాంతతని వెదుక్కుంటూ ఈ మెట్లెక్కుతున్నాడు. మనమూ ఇంటికెళ్ళి ఈ మాత్రం ప్రశాంతతనికూడా కరువు చెయ్యొద్దు’’ అన్న మాధవ్ మాటలు గుర్తుకొచ్చి ఆ ప్రయత్నం మానుకున్నాను. ఇంట్లోకి కావలసిన సరుకులన్నీ రాజారావుగారే తేవటంవల్ల వీధి ముఖం చూడవలసిన అవసరం లేకపోయేది. భగవంతుడనేవాడుంటే రాజారావుగారి రూపంలో ప్రత్యక్షమయ్యాడనుకునేదాన్ని.

అమ్మా, వాసవీ! అప్పటికి నీవు పారాడుతున్నావమ్మా. నీతోటిదే లోకమని నమ్మాను. నిన్ను మంచంమీద నిద్రపుచ్చి స్నానానికెళ్ళాను. స్నానం చేస్తున్న నేను నీ ఏడ్పువిని మంచంమీదున్న నీవు క్రింద పడ్డావేమోనని ఆదరా బాదరాగా చీర చుట్టుకుని వచ్చి నిన్ను చేతుల్లోకి తీసుకున్నాను. అలవాటుకి విరుద్ధంగా పాలపొడి డబ్బా తీసికొని ఒక గంట ముందరే వచ్చారు రాజారావుగారు. స్నానం చేయటంవల్ల చీర శరీరానికి అతుక్కుపోయింది. అ తడి తడవని పై బట్టతో నేను కన్పించగానే యుగయుగాల పురుషత్వం ఆయనలో వళ్ళు విరుచుకుంది. స్త్రీ స్పర్శకు దూరమైన ఆయన నన్ను చూడగానే ఆవేశానికి లోనయ్యారు. కాని అతికష్టంమీద నిగ్రహించుకొని తిరిగి వెళ్ళిపోయారు. కాని ఆయన భౌతికంగా వెళ్ళిపోయారేగాని ఆయన నా చూపుల్తో నాలో సృష్టించిన మానసిక సంక్షోభం మాత్రం చల్లారలేదు.

“ఒక స్నేహితునిగా కంపెనీ ఇవ్వగలనే గాని, భార్య స్థానాన్ని పూరించలేనుగా” ఒకనాటి మాధవ్ మాటలు మదిలో మెదిలాయి.

“నీ వాళ్ళెవ్వరూ, నిన్ను ఆదరిస్తారన్న నమ్మకం నాకు లేదు. ఒకవేళ నీకా నమ్మకముంటే, అభ్యంతరం లేకపోతే, మాధవ్‌కి పంచప్రాణాలయిన ఈ పాపని పిల్లలులేని నాకిచ్చి నువ్వెళ్ళవచ్చు. లేదా నువ్విక్కడున్నా నీ పోషణభారాన్ని సంతోషంగా స్వీకరిస్తాను నీ ఇష్టం” అన్న రాజారావుగారి మాటలు స్ఫురణకొచ్చాయి.

“నా మూలంగా రాజాకి సుఖశాంతులు లేకుండాపోయాయి. కనీసం మీరైనా రాజాని మరో పెళ్ళికి ఒప్పించండి” దీనంగా ప్రాధేయపడుతున్న రాజారావుగారి భార్య రూపం గుర్తుకొచ్చింది.

“రాజా ఇటు ఈమెను మర్చిపోలేక, అటు సుఖాని కలవాటు పడ్డ శరీరాన్ని అదుపులో పెట్టుకోలేక చిత్రవధ అనుభవిస్తున్నాను” ఒకనాటి మాధవ్ మాటలు నా చెవుల్లో మారుమ్రోగాయి.

ఏం చేయాలి? అన్నది నాముందొక సమస్యగా తయారయింది. నాలో సంఘర్షణ ప్రారంభమయింది. తల దాచుకోవటానికి తావు చూపించి, తినటానికి తిండిపెడుతున్న పెన్నిధి ఆయన. ప్రతిరోజూ వచ్చి మంచీ చెడూ తెలుసుకొని, మన అవసరాలేమిటో తెలుసుకొని పెదవుల్ని కదిలించక పూర్వమే ఆ అవసరాన్ని తీరుస్తున్న వ్యక్తి ఆయన. ఆయన అవసరమేమిటో నాకు తెలుసు. నా అవసరాలేమిటో తెలుసుకొని, నేను అడగకుండానే తీరుస్తున్న వ్యక్తి అవసరాన్ని నేను తీర్చటం తప్పేమిటి?

“భారతనారి ప్రాణాల్నయినా కోల్పోతుందేగాని శీలాన్ని మాత్రం పణంగా పెట్టదు. సమాజం అంగీకరించదు”__అంతరాత్మ ఘోష.

హుఁ! కన్నవారంటూ ఉండగానే హాస్పిటల్‌లో పురుడు పోసుకున్నాను. నుదుటి కుంకుమను కోల్పోయాను. మాధవ్ పోతే, ఇంతమంది బంధువర్గముండగా ఖర్మకాండ జరిపింది రాజారావుగారు. ఈ వేళ నీతి-హద్దు అని ఘోషిస్తున్న శాస్త్రాలన్నీ ఆవేళ ఏం చేశాయి?

పుట్టెడు దుఃఖంతో కుమిలిపోతున్న నన్ను ఓదార్చి, ‘నీకెందుకు నేనున్నానమ్మా’ అన్నవారు లేరు. కనీసం తోడబుట్టిన అన్నయ్యకూడా పరాయివాడిలా తప్పుకున్నాడు. ఆవేళ ఈ సమాజం ఏమయింది? పిడికెడు మెతుకులు పెట్టలేని ఈ సమాజానికి వేలెత్తి చూపే అధికారం ఎక్కడుంది? అందుకే ఈ సమాజపు తీర్పుకంటే నా హృదయమిచ్చే తీర్పుకి ప్రాముఖ్యత నిచ్చాను.

కాని ఏం చేయాలి? అన్నది తిరిగి నాకు సమస్యగానే మిగిలిపోయింది. మొన్న మాధవ్, నిన్న నేను, ఈ వేళ నీవు రాజారావుగారి దయాభిక్షమీద ఆధారపడ్డాము.

“నా కన్నీటితో కాళ్ళు కడిగినా వాడి ఋణం తీర్చుకోలేను ఒక స్నేహితునిగా కంపెనీ ఇవ్వగలనేగాని భార్య స్థానాన్ని పూరించలేనుగా” మాధవ్ మాటలు పదేపదే గుర్తుకొచ్చాయి. చివరికొక నిర్ణయానికొచ్చాను.

మరుసటిరోజు యథాలాపంగా వచ్చారు రాజారావుగారు. అప్పటికే నేను తలారా స్నానం చేసి, క్రొత్తచీర కట్టుకుని, మల్లె


## AP - SIDCO

## A BIG FRIEND OF SMALL INDUSTRY

*We help you*


* in processing your proposal by our team of Technical Experts
* by providing machinery upto Rs. 2 lakhs on liberal Hire purchase terms by paying 5% only to establish small scale industries by educated unemployed.
* we provide marketing facilities for your products to Government/ Semi Government Undertakings.
* we cater the needs of the educated unemployed to solve employment problem.

ANDHRA PRADESH SMALL SCALE INDUSTRIAL
DEVELOPMENT CORPORATION LIMITED

5-1[illegible]-174, Fateh Maidan Road, HYDERABAD 500 004

TELEX : 2[illegible]

Telephones : 35311
(4 lines)



పువ్వులు పెట్టుకొని నుదుట తిలకం దిద్దుకున్నాను. నా వేషం చూసి ఆశ్చర్యపోయారాయన.

''లోపలికి రండి...'' అంటూ గదిలోకి దారి తీశాను.

టేబుల్ మీద పెట్టిన్న పాలగ్లాసుని చూసి గదిలోకి అడుగుపెడ్తున్న వారల్లా ఆగిపోయారు.

''రాజారావుగారూ! నేను మీ ప్రాణస్నేహితుడు మాధవ్ భార్యను. మాధవ్ దగ్గర ఏ రకాల అరమరికలు లేకుండా ప్రవర్తిస్తారో నా దగ్గర అలాగే ఉండండి.''

అంతే!! చివ్వున వెనుదిరిగిన వారల్లా ''ఏమండీ'' అన్న నా పిలుపు విని ఆగిపోయారు.

''అధికారం ఎక్కడుంటుందో బాధ్యతకూడా అక్కడే ఉంటుంది. మీరు మా అవసరాలు తీరుస్తున్నారు. అందుకే మీ అవసరాలు తీర్చాలని, స్త్రీనయి ఉండీ ఒకడుగు ముందుకేశాను. అదీగాక మాధవ్ మీ మనస్సుకి ప్రశాంతత చేకూర్చాలని విశ్వ ప్రయత్నం చేస్తుండేవాడు. ఆ మాధవ్ భార్యగానే నేనీ ప్రయత్నం చేశాను. దయచేసి నేను అనుచితంగా ప్రవర్తించి ఉంటే క్షమించండి'' చేతులు జోడించాను.

మరి ఆయనేమనుకున్నారేమో ఏమోగాని గదిలోకి వచ్చి తలుపులు మూశారు. ఆవేళ్టినుంచి రాజారావుగారు నాకు రాజాగానే మిగిలిపోయాడు.

ఒకరోజున, ''నీలా! నీకు న్యాయం చేస్తానన్నానేమో...నిన్ను పెళ్ళి చేసుకుంటాను'' అన్నారు.

''ఇప్పుడా అవసరమేం వచ్చింది'' అడిగాను నేను.

''వివాహం దంపతులకి సాంఘిక రక్షణ అవుతుంది.''

''కాని, నా కిష్టంలేదు. సంఘం—రక్షణ అనే పదాలమీద నమ్మకం లేదు'' అన్నాను.

''అది కాదు నీలా...' అంటూ ఏదో చెప్పబోయారు. కాని, ''చూడండి నాకు మీరు కట్టే మంగళ సూత్రంమీద కంటే మీమీదే ఎక్కువ నమ్మకముంది. పైపెచ్చు ఆమె శారీరక సుఖానికి పనికిరాదని విడాకులిచ్చి నన్ను పెళ్ళిచేసుకోనవసరం లేదు'' అన్నాను.

''లేదునీలా! ఆమే తిరిగి పెళ్ళిజేసుకోమని బలవంతపెడ్తుంది'' అన్నాడు.

''చూడండి...ప్రతిస్త్రీ తన భర్త సుఖమే తన సుఖమనుకుంటుంది. తన భర్త సుఖంకోసం ఏమైనా సరే త్యాగం చెయ్యాలనుకుంటుంది. కాని ఆ భర్త దూరమైతే సహించలేదు. అందుకే ఆ ప్రయత్నం మానండి.''

''ఆమె మీనుంచి ఏమీ కోరటంలేదు. ప్రేమించి పెళ్ళి చేసుకున్నందుకు, ఈ స్థితిలోకూడా తనని కాదని వెళ్ళిపోనందుకు గర్వపడ్తుంది. ఆమె రాలిపోబోతున్న పువ్వు. చివరి రోజుల్లో ఆమెకా తృప్తినయినా మిగల్చండి. వైవాహిక జీవితానికి అనర్హురాలని ఆమెను కాదని, అర్హురాలనని నా మెడలో తాళిగట్టనవసరంలేదు. రోజులిలాగే దొర్లిపోనివ్వండి'' అన్నాను.

స్త్రీ మూడు రకాల కుంకుమల్ని నుదుట ధరిస్తుంది. శారీరక సుఖాల్ని త్యజించిన స్త్రీ తెలుపురంగు విభూతిని ధరిస్తుంది. అదే సంసార జీవితాన్ని గడుపుతున్న స్త్రీ అయితే ఎరుపురంగు కుంకుమ ధరిస్తుంది. కాని సంసార జీవితాన్ని గడుపుతూ అందుకు అడ్డమొస్తే పసుపు రంగు ధరిస్తుంది. ఇవన్నీ మనస్సులోని భావాల్ని పెదవి విప్పకుండా వ్యక్తం చేయడానికి ఉపయోగిస్తారు. అందుకే సంసారిక జీవితాన్ని గడుపుతున్న స్త్రీని కనుక నేనూ ఎర్రని కుంకుమని ధరిస్తాను. అలాగే పూలు మానసిక ఉల్లాసానికి ఉపయోగిస్తాయి కనుక పూలని సిగలో తురుముకున్నాను.

కాల గతిలో ఆమె గతించిపోయింది. మకాం ఆ ఇంటికే మార్చాము. నా జీవితంలోకి రాజా ఎప్పుడైతే ప్రవేశించాడో అప్పుడే నీకు తండ్రి అయ్యాడమ్మా!

ఇదీ జరిగిన కథ. నీవూ నా అంతదానవయ్యావు. స్వతంత్రంగా ఆలోచించగల శక్తిఉంది. నేను చేసేపనికి నా అంతరాత్మకి సంజాయిషీ ఇచ్చుకోవలసి వస్తుందనుకున్నాను గాని నా రక్తం పంచుకు పుట్టిన నీవు సంజాయిషీ ఇచ్చుకోవలసి వస్తుందనుకోలేదు. నేను చేసింది తప్పే అయితే, నా తప్పే నీ జీవితానికి కళంకమైతే పర్యవసానంగా జీవితాన్ని చాలించటానికి నేను సిద్ధంగా ఉన్నానమ్మా!

ప్రతితల్లీ తన బిడ్డల భవిష్యత్తునే కాంక్షిస్తుందని మర్చిపోకు.

— నీ అమ్మ.

లెటరు చదవటం ముగిం శేచాను. వర్షం తగ్గినట్లుంది. ఈదురుగాలి ప్రారంభమవ్వడంతో మెల్లగా లేచి కిటికీ తలుపులు మూశాను. ఫ్లాస్కులోని వేడి డి పాలు గ్లాసులోకి వంచుకొని త్రాగుతూ ఆలోచించసాగాను. తంలో సలహాలిచ్చా . సంప్రతింపులు జరిపాను. కాని వాటికి నికి పొంతనలేదు. ఇదిక్లిష్టసమస్య కొందరి జీవితాల్ని ముడివేస్తున్న సమస్య. అందుకే గ్రత్తగా ఆలోచించి ఒక నిర్ణయానికొచ్చి డస్కులోని పేపర్లందుకున్నాను.

మిత్రులు శశిధర్ గార్కి,

నమస్తే,

నా పేరు ఆశాలత. వాస స్నేహితురాల్ని. నేను మీకు తెలియకపోవచ్చు. మీరుమాత్రం నాకు తెలుసు. కాని ఈ రూపాన నన్ను నేను పరిచయం చేసుకోవ రానికి బాధగాఉంది. మీ వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసు ంటున్నందుకు క్షమిం ండి. ఈ విషయంలో నేను మీకు సలహాలి చ్చేంత పెద్దదాన్ని కా పోవచ్చు. కాని శాంతి వ్యాపించినప్పుడు క ర్తలుసైతం ఆలోచించగ ంవంటారు. నన్నపార్థం చేసుకోరనే ఆశిస్తు న్నాను.

మనిషి తనుచేసే తప్పుల గాదు: కొన్ని చెయ్య ని తప్పులకి కూడా శిక్ష అనుభవించవలసి వ ్తుందని ఇప్పుడే తెలుసుకున్నాను. మీకు వాసవికి మధ్యనున్నది '(పేమ' అనుకుంటున్నా ను. ప్రేమ అనేది భవబంధాలకు, ద్వేష వి ్షాలకూ అతీతమైన ్రపంచంలో రెండు విభిన్న దృక్పథాల కల యక. మనస్సులు కలిసి మమతల వంతెనను నిర్మించుకున్నవారు ఇ ంటి చిన్న-చిన్న వాటి ల్ల విడిపోవడమంటూ జరిగితే అంతకంటే హాస్యాస్పదమైన విషయం మరొకటుండదు. మీరనుకున్నట్లుగా వా వి తల్లిగారు శీలవంతురాలు కాదనే అనుకుందాము. మీరు వాసవి ప్రేమించుకున్నారు. సినిమాలకనీ షికార్లకనీ తిరిగారు. ఆ విషయం చాలామందికి తెలుసు. ఇప్పుడు మీరామె తల్లి మంచిదిగాదని ఒక లోపాన్నెత్తి చూపెట్టి తప్పుకుంటారు. కాని ఈ తఫా వచ్చేవ్యక్తి మీలాగే ఆమెతల్లిని ఎత్తి చూపించడమేగాక వాసవినికూడా ఎత్తి చూపించి రెండులోపాల్ని చూపించుతాడు. ప్రేమించినవ్యక్తే ఆమెను కాదన్నప్పుడు మరొక వ్యక్తి మాత్రం ఆమెను ఎలా చేపట్టగలడు? వాసవిగా కాకపోయినా సాటి మనిషిగానయినా ఆమె పరిస్థితిని అర్థంజేసుకోండి. అన్యధా భావించరని తలచి మిమ్మల్నొక విషయం అడుగుతున్నాను; చెప్పండి. మీరు వాసవిని వాసవిగా ప్రేమించారా? లేక వాసవి అమ్మగార్ని చూసి వాసవిని ప్రేమించారా?

నిర్మొహమాటంగా మాట్లాడవలసి వస్తే వాసవి అమ్మగార్ని గురించి ప్రస్తావించే అధికారం మనకులేదు. అయినా ప్రస్తావించక తప్పడంలేదు, వాసవి తండ్రి. వాసవి పుట్టిన తర్వాత రోజుల్లోనే గతించారు.అంటే వాసవి తల్లిగారు ఎంతకాలం వైవాహికజీవితాన్ని గడిపిందో ఆలోచించండి.అయినా జీవితం అనుభవించడానికే అడవి గాచిన వెన్నెల చెయ్యడానికి కాదు.శశిధర్ గారూ!ఆమెలోనూ వేడి రక్తం ప్రవహిస్తుంది. చన్నీటి స్నానాలతోనూ, చప్పిడి మెతుకులతోనూ తీరేవిగావు కోర్కెలు. మగవాడయితే భార్య చితి ఆరకమునుపే బాసికం కట్టుకుని తయారవుతాడు. మరి స్త్రీ పురుషులమధ్య ఈ విచక్షణ ఎందుకు? భర్తృహీన అయిన స్త్రీ ఎంతో నిగ్రహంతో నూరేళ్ళవంటరి జీవితాన్నిగడిపి కూతుళ్ళు, మనుమరాండ్ర పెళ్ళి జరిపించాలంటారు. అంతేగా? కాని జీవితం ఉల్లిపాయ లాంటిది. పొర


**With th best compl ments from:**

Phone : 22257

# Ra hika Engineering Works


**Industr al Development Area**

**Balanag r, Hyderabad-500 037.**

*Manufa turers of:*

Diesel ocomotive Co nponents

JIGS & FIXTURES




వెంట పార తీసుకుంటూ పోతుం టే మిగిలేది శూన్యం. వరకు ఆమె వెనుదిరిగి చూసుకుంటే కనిపించే నిస్సారమైన నూరేళ్ళ జీవితం.కాని స్త్రీల నెప్పుడూ స్మృతులతో వించమని శాసించదు విధాత. ఈ వేళ తల్లి జీవితాన్ని ప్రేలెత్తి ాపుతూ కూతురి జీవిత ానికి కళంక మాపాదించటం భావ్యంగాలేద

అయినా వాసవి అమ్మగ లో తప్పేమిటో నా బోధపడ టంలేదు. తప్పనేది ఉంటే ఆ మానవత్వాన్ని విడిచి పెట్టక పోవ డమే అవుతుంది. రాజారావు ారే లేకుంటే ఆమె ఇంట్లోనో అంట్లు తోముతూ ఉండేది. అ న అండనే బ్రతకాల సముచిత నిర్ణయం తీసుకుందామె. ఈమెక భర్త లేడు. ఆయనకు ార్య ఉండీ లేనిదయింది. ప్రతి స్త్రీ పురుష సాంగత్యాన్ని, రక్షణని కోరు కుంటుంది. అలాగే ప్రతి పురు డు స్త్రీ స్పర్శని, ఆప్యాయతని అభిలషిస్తాడు. అది లోకసహజ . మనము భోజనాన్ని కూరతో, మజ్జిగతో ఎలా తీసికుంటామో లాగే ప్రతి పాపకి తల్లి అవసర మెంత ఉన్నదో తండ్రి అవసర మూ అంతే ఉంటుంది. ఈ ఇద్దర్లో ఏ ఒక్కరు లేకపోయినా ఒక న్న లేనట్లే, అందుకే ప్రతి స్త్రీ తనకి పురుషుని అవసరం ఎంత ఉంటుందో, తన పాపకి తండ్రి అవ సరం అంత ఉంటుందని గుర్తిస ది. మగవారయిన మీరు, అందునా అవివాహితులు, ఈ విషయాన్ని గుర్తించి ఉండరు. అందువల్ల•వాసవి తల్లిగారు చేసింది తప్పని అనటం సమంజసంగాదేమో! రాజారావు గారు ఆమె మెడలో తాళి గట్ట ానికి, సాంఘిక రక్షణ ఇవ్వడానికి ముందుకొచ్చారు. దీనివల్ల ఆయ ఔన్నత్యాన్ని మనం గుర్తించ వచ్చు, ఆనాడే ఆమె మూడు ళ్ళ కార్యక్రమానికి ప్రాముఖ్యత నిచ్చి ఉంటే ఈ నాడింత గో వయి ఉండేది కాదేమో! అయినా చదువుకున్న మీరుకూడా వ నసులకంటే మంగళ సూత్రానికే ఎక్కువ విలువిచ్చారంటే...! రాజారావుగారి భార్య మృత్యు ముఖంలోవుంది. పునర్వివాహానికి ఆమెనుంచి అనుమతి ప త్రం పొంద టానికిగాని, విడాకులు పొందట ానికి గాని కష్టమైన పని కాదు. ప్రతి స్త్రీ తన భర్త హృదయంలో నకుదప్ప మరో వ్యక్తికి స్థానం ఉండకూడదని కోరుకుంటుంది. అందుకే చివరి రోజుల్లో ఆమె భర్తని సొంతం జేసుకుని, మిగిలు న్న ఆపాటి తృప్తినికూడా ఆమెకు కరువు చెయ్యాలని ఆశించలేదా మె. మగవాడు ముందుకొచ్చినా వెనకడుగువేసే స్త్రీలు చాలా త క్కువమంది ఉంటారు. ఈతక్కువ మందిలో వాసవి తల్లిగారొకర ు నందుకు • మనం గర్వపడాలి.

ఇక్కడ ఆమె హృదయపు లోతుల్ని, మూర్తీభవించిన సంస్కా రాన్ని చూడగలిగితే చాలు; ఆమెను గౌరవించిన వాళ్ళమవుతాము.

మీరూ భార్యని కోల్పోయిన పక్షంలో, జీవితాంతం మరో స్త్రీ సాంగత్యం లేకుండా జీవితాన్ని గడపగలరా? మగవారయిన మీరే మరో స్త్రీని కోరుకుంటారే...ఆమె తనకూ ఒక పురుషుడు కావాలని, తన పాపకు ఒక తండ్రి కావాలని కోరుకోవటం తప్పా?

మీ అక్కగారుకూడా కేన్సర్‌తో బాధపడుంటే, మీ బావ గారు అక్కనికాదని మరో స్త్రీని వివాహమాడటానికి సిద్ధపడ్తే, ఆమె అందుకు తిరస్కరిస్తే, ఆమె గురించి మీరేమని అభిప్రాయ పడ్తావ్? వెలయాలుగా విలువ కట్టగలవా? మహోన్నతమైన మాన వత్వానికి సమాధి కట్టగలవా?

అయినా శ్రామిక వర్గానికన్నా ఘోరాతి ఘోరంగా దోచుకోబడుతుంది. స్త్రీలే! అన్న లెనిన్ వాక్యాలు, ప్రపంచ రాజ్యాలన్నీ స్త్రీ ప్రగతికి కృషిచేస్తున్న ఈఇరవయ్యో శతాబ్దంలో కూడా నిజం కావలసిందేనా?

ప్రతి తల్లి హృదయం తన పిల్లల ప్రేమభాష్పాలకై ఎంతగా తల్లడిల్లుతుందో ఒక్కసారి ఊహించు. మీ కన్నీటితో ఆమె శయి నించిన చోట పూలు పూయించాల్సింది బోయి, ఆమె కంట కన్నీరు పెట్టించడం భావ్యంకాదు.

వాసవికి వాళ్ళమ్మగారు వ్రాసిన లెటరుకూడా జతజేస్తు న్నాను. చదవండి.

రేపో మాపో పోస్టు గ్రాడ్యుయేషన్ డిగ్రీతో ప్రపంచం లోకి అడుగిడ బోతున్నారు. మరో సంవత్సరమాగితే ఒక పాపకి తండ్రి కాబోతున్నారు. ఒక్కసారి గతంలోకి తొంగిచూడండి. వాసవి తల్లిగారి విషయంలో మీ కెంత తెలుసో వాసవికి అంతే తెలుసన్నది లెటరు చదివితే స్పష్టమవుతుంది. మిమ్మల్నే నమ్ముకున్న వాసవియెడ మీ కర్తవ్యాన్ని నెరవేర్చండి. భార్య అంటే నీ వంశాంకురాన్ని తీర్చిదిద్దే రూపశిల్పి ఆమెను ఆమెగా గుర్తించి గౌర వించండి గాని మేకపిల్ల తోడేలు కథలు చెప్పకండి.

మీ నిర్ణయంపై మరో రెండు జీవితాలు ఆధారపడున్నాయని గుర్తించి, సముచితమైన నిర్ణయాలు తీసుకుంటారని ఆశిస్తూ—

మీ మిత్రురాలు, ఆశాలత.

ఉత్తరాల్ని కవర్లోపెట్టి శశిధర్ అడ్రసుకి పోస్ట్ చేయమని చెప్పడానికి వాసవి గదివైపు నడిచాను.

***